బుల్స్ దూకుడు

69,000 దాటేసిన సెన్సెక్స్ • 20,850పైన ముగిసిన నిఫ్టీ

ముంబై, డిసెంబర్ 5: మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన ప్రభావంతో వరుసగా రెండో రోజూ స్టాక్ మార్కెట్ బుల్స్ దూకుడు ప్రదర్శించారు. రెండు ప్రధాన సూచీలు సరికొత్త రికార్డులను సృష్టించాయి. బీఎస్ఈ సెన్సెక్స్ మంగళవారం చరిత్రలో తొలిసారిగా 69,000 శిఖరాన్ని అధిరోహించింది. నిఫ్టీ 20,800 పాయింట్ల రికార్డుస్థాయిని దాటేసింది. పవర్, బ్యాంకింగ్, యుటిలిటీస్టాక్స్‌లో పెద్ద ఎత్తున కొనుగోళ్లు జరగడంతో సెన్సెక్స్ మరో 431 పాయింట్లు పెరిగి ఆల్‌టైమ్ రికార్డుస్థాయి 69,296 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 168 పాయింట్ల లాభాన్ని జతచేసి 20,855 పాయింట్ల వద్ద నిలిచింది. ఆసియా మార్కెట్లలో హాంకాంగ్ హాంగ్‌సెంగ్ 2.07 శాతం, జపాన్ నికాయ్1.37, చైనా షాంఘై 1.67 శాతం చొప్పున తగ్గాయి. యూరప్ మార్కెట్లు మిశ్రమంగా ముగియగా, యూఎస్ సూచీలు కడపటి సమాచారం అందేసరికి నష్టాల్లో ట్రేడవుతున్నాయి.

'పవర్'పుల్ ర్యాలీ

తాజా మార్కెట్ ర్యాలీకి పవర్ షేర్లు నేతృత్వం వహించాయి. సెన్సెక్స్-30 షేర్లలో అన్నింటికంటే అధికంగా పవర్‌గ్రిడ్ 4.46 శాతం, ఎన్టీపీసీ 3.89 శాతం చొప్పున పెరిగాయి. బ్యాంకింగ్ షేర్లలో ఎస్బీఐ, ఐసీఐసీఐ బ్యాంకులు 2 శాతం పైగా లాభపడగా, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్, మారుతిలు 1-2 శాతం మధ్య ఎగిసాయి. సెన్సెక్స్ షేర్లలో 20 స్టాక్స్ లాభపడ్డాయి. మరోవైపు హిందుస్థాన్ యూనీలీవర్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫైనాన్స్‌లు 1.49 శాతం వరకూ బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్, స్మాల్‌క్యాప్ ఇండెక్స్‌లు స్వల్పంగా పెరిగాయి. వివిధ రంగాల సూచీల్లో యుటిలిటీస్ ఇండెక్స్ భారీగా 6.54 శాతం పెరిగింది. పవర్ ఇండెక్స్ 6.09 శాతం ఎగిసింది. సర్వీసుల సూచి 3.93 శాతం, కమోడిటీస్ సూచి 2.04 శాతం, ఆయిల్ అండ్ గ్యాస్ ఇండెక్స్ 1.84 శాతం పెరగ్గా, బ్యాంకెక్స్ 1.21 శాతం, ఎనర్జీ ఇండెక్స్ 1.17 శాతం చొప్పున పెరిగాయి. రియల్టీ ఇండెక్స్, ఐటీ, టెక్నాలజీ, టెలికమ్యూనికేషన్స్, హెల్త్‌కేర్, ఎఫ్ఎంసీజీ సూచీలు స్వల్పం గా నష్టపోయాయి.

విదేశీ ఫండ్స్ భారీ కొనుగోళ్లు

చాలా రోజుల తర్వాత విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు మంగళవారం భారీగా కొనుగోళ్లు జరిపారు. స్టాక్ ఎక్స్ఛేంజీల సమాచారం ప్రకారం తాజా గా రూ.5,223 కోట్ల నిధుల్ని నికరంగా ఇన్వెస్ట్‌చేశారు. సోమవారం విదేశీ ఇన్వెస్టర్లు రూ. 2,073 కోట్ల విలువైన షేర్లను నికరంగా కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే.

నిఫ్టీ 2,100 దిశగా..

నిఫ్టీ భారీ గ్యాప్‌అప్‌తో ప్రారంభమై, ముగింపు సమయానికి మరింత పెరగడం సాంకేతికంగా సానుకూలాంశమని, వచ్చే కొద్ది రోజుల్లో ర్యాలీ కొనసాగే అవకాశం ఉందని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ సీనియర్ టెక్నికల్ అనలిస్ట్ రూపక్ డే చెప్పారు. పుట్ ఆప్షన్ పొజిషన్లు హయ్యర్ స్ట్రైక్ స్థాయిలకు మారిన నేపథ్యంలో సమీప భవిష్యత్తులో మరిన్ని లాభాల్ని చూసే ఛాన్స్ ఉందని అంచనా వేశారు. 20,400 దిగువకు తగ్గనంతవరకూ నిఫ్టీ 21,000 స్థాయిని అందుకునే అవకాశాలున్నాయని విశ్లేషించారు.

ర్యాలీకి కారణాలివి..

- అసెంబ్లీ ఫలితాలతో పాజిటివ్ సెంటిమెంట్ ఏర్పడిన నేపథ్యంలో విదేశీ ఫండ్స్ తిరిగి మార్కెట్లోకి తిరిగి నిధులు తెస్తున్నాయని విశ్లేషకులు తెలిపారు.
- వచ్చే శుక్రవారంనాటి ఆర్బీఐ పాలసీ సమీక్షలో వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచుతున్న అంచనాలు సైతం ర్యాలీ కొనసాగడానికి మరో కారణమని అనలిస్టులు చెప్పారు.
- అదానీ గ్రూప్‌పై అమెరికా ప్రభుత్వ ఏజెన్సీ ఐడీఎఫ్‌సీ పాజిటివ్‌గా స్పందించడంతో ఆ గ్రూప్ షేర్లలో పెద్ద ఎత్తున షార్ట్ కవరింగ్ జరగడం మార్కెట్ పరుగు తీసిందని విశ్లేషకులు వ్యాఖ్యానించారు.
- ప్రపంచ మార్కెట్లో క్రూడ్ ధరలు దిగిరావడం సైతం భారత్‌కు కలిసి వచ్చింది. బ్రెంట్ క్రూడ్ ధర 78 డాలర్ల దిగువకు తగ్గింది.
- ఈ వారాంతంలో యూఎస్ జాబ్స్ డేటా వెలువడనున్నందున అంతర్జాతీయ మార్కెట్లు వెనుకంజ వేసినప్పటికీ, దేశీయ సూచీలు కొత్త గరిష్ఠస్థాయిల్ని చేరాయని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు.

అదానీ గ్రూప్ స్టాక్స్ పరుగు

హిండెన్‌బర్గ్ రిపోర్ట్‌ను కొట్టివేసిన ఐడీఎఫ్‌సీ

అదానీ గ్రూప్ కార్పొరేట్ ఫ్రాడ్‌కు పాల్పడిందంటూ యూఎస్ హెడ్జ్ ఫండ్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ చేసిన ఆరోపణలు సహేతుకం కాదంటూ యూఎస్ ప్రభుత్వ సంస్థ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐడీఎఫ్‌సీ) ప్రతినిధులు చేసిన వ్యాఖ్యలతో అదానీ గ్రూప్ షేర్లు పెద్ద పెట్టున ర్యాలీ జరిపాయి. అదానీ పోర్ట్స్ శ్రీలంకలో నిర్మిస్తున్న పోర్టుకు ఐడీఎఫ్‌సీ తాజాగా 553 బిలియన్ డాలర్ల రుణం మంజూరు చేసింది. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ గ్రీన్ ఎనర్జీలు 20 శాతం చొప్పున పెరిగి అప్పర్ సర్క్యూట్ వద్ద ఫ్రీజ్ అయ్యాయి. అదానీ టోటల్ గ్యాస్ 19.95 శాతం ఎగిసింది. ఎన్డీటీవీ18 శాతం పెరిగింది. గ్రూప్ ఫ్లాగ్‌షిప్ కంపెనీ అదానీ ఎంటర్‌ప్రైజెస్ 17 శాతం, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ 15 శాతం, అంబూజా సిమెంట్స్, ఏసీసీలు 8 శాతం చొప్పున ర్యాలీ జరిపాయి.

2.5 లక్షల కోట్లు పెరిగిన సంపద

సోమవారం ఒక్కరోజే రూ.5.81 లక్షల కోట్లు పెరిగిన ఇన్వెస్టర్ల సంపద మంగళవారం మరో రూ.2.5 లక్షల కోట్లు జత అయ్యింది. బీఎస్‌ఈలో లిస్టయిన మొత్తం కంపెనీల మార్కెట్ విలువ కొత్త రికార్డు స్థాయి రూ.350 లక్షల కోట్లకు చేరింది.డాలర్ల రూపేణా గత శుక్రవారమే లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ తొలిసారిగా 4 ట్రిలియన్ డాలర్లను అధిగమించిన సంగతి తెలిసిందే.

20,910 దాటితే 21,550 స్థాయికి నిఫ్టీ

వరుసగా రెండు రోజులు గ్యాప్‌అప్‌తో ప్రారంభంకావడం పటిష్ఠమైన నిఫ్టీ అప్‌ట్రెండ్‌ను సూచిస్తున్నదని, 20,910 పాయింట్లను దాటితే కొద్ది రోజుల్లో 21,550 వరకూ పెరిగే చాన్స్ ఉందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ టెక్నికల్ అనలిస్ట్ నాగరాజ్ షెట్టి అంచనా వేశారు. 20,710 పాయింట్ల వద్ద తాత్కాలిక మద్దతు లభిస్తున్నదని చెప్పారు. 21,000 స్థాయి నిఫ్టీకి అవరోధం కల్గించవచ్చుని, 20,700 మద్దతు అందించవచ్చని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ రూపక్ డే తెలిపారు. దాదాపు ఇదే అంచనాల్ని బీఎన్‌పీ పారిబాస్ రీసెర్చ్ అనలిస్ట్ జెతిన్ గెడియా వెల్లడిస్తూ 20,700 స్థాయి వద్ద కీలకమైన మద్దతు ఉన్నదని, 21,000-21,060 శ్రేణి నిరోధించవచ్చన్నారు.

మరో మూడు ఐపీవోలకు ఓకే

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: మరో మూడు సంస్థల ఐపీవోలకు మార్కెట్ నియంత్రణ మండలి సెబీ అనుమతినిచ్చింది. వీటిలో ఐనాక్స్ ఇండియా, లగ్జరీ ఫర్నీచర్ బ్రాండ్ స్టేనీ లైఫ్‌స్టైల్ సంస్థల ఐపీవోలకు అనుమతినిచ్చింది. వీటిలో రెండు సంస్థలు ఆగస్టు, సెప్టెంబర్ నెలలో దరఖాస్తు చేసుకున్నాయి. ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లోనే ఆయా సంస్థల షేర్లు విక్రయించనున్నాయి. తమ వ్యాపార విస్తరణకు, రుణాలు తగ్గించుకోవడానికి అవసరమైన నిధులను ఐపీవో ద్వారా సేకరిస్తున్నాయి.

గ్రాన్యూల్స్ మరో ఔషధానికి అమెరికా ఓకే

హైదరాబాద్, డిసెంబర్ 5: గ్రాన్యూల్స్‌కు చెందిన మరో ఔషధానికి అమెరికా నియంత్రణ మండలి అనుమతినిచ్చింది. ఊపిరితిత్తుల ధమనుల్లో వచ్చే రక్తపోటును నియంత్రించే టానిక్ సిడెనాఫీకి అక్కడి మార్కెట్లో విక్రయించడానికి యూఎస్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అనుమతినిచ్చినట్టు పేర్కొంది. ఈ ఔషధాన్ని అక్కడి మార్కెట్లో గ్రాన్యూల్స్‌కు చెందిన సబ్సిడరీ సంస్థ ఉత్పత్తి చేసి విక్రయించనున్నది. దీంతో ఇప్పటి వరకు 63 ఔషధాలకు అనుమతినిచ్చినట్టు అయింది.

ఐదేండ్లల్లో రైటాఫ్ 10.57 లక్షల కోట్లు

› మొదటి పేజీ తరువాయి

షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు గత ఐదు ఆర్థిక సంవత్సరాల్లో (2018-19 నుంచి 2022-23 వరకు) రూ.10.57 లక్షల కోట్ల రుణాలను రైటాఫ్ చేశాయి' అని వివరించారు.

లక్ష కోట్లకు చేరువలో..

బ్యాంకులను మోసం చేసి తీసుకున్న రుణాల్లో రూ.93,874 కోట్లను ఈ ఐదేండ్లలో ఆయా బ్యాంకులు రైటాఫ్ చేసినట్టు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. అయితే ఎంతకీ వసూలు కాని రుణాలు మొండి బకాయిలు (నిరర్థక ఆస్తులు లేదా ఎన్‌పీఏ)గా మారాయన్న మంత్రి.. వాటి వసూలుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఈ క్రమంలోనే గడిచిన ఐదేండ్లలో రూ.7.15 లక్షల కోట్లను వసూలు చేశామని పేర్కొన్నారు.



రూ.15,184 కోట్లు

మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తీసుకున్న చర్యలతో ప్రభుత్వ రంగ బ్యాంకులకు ఈ నెల 1నాటికి రూ.15,184 కోట్లు వచ్చాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఉద్దేశపూర్వక రుణ ఎగవేతదారులపై నమోదైన కేసుల్లో వారి ఆస్తులను ఈడీ జప్తు చేసిందని రాజ్యసభకు మంత్రి తెలియజేశారు. ఈ ఏడాది మార్చి ఆఖరు నాటికి 13,978 రుణ ఖాతాలపై రికవరీ కోసం లీగల్ సూట్స్ దాఖలయ్యాయని, ఇందులో 11,483 కేసుల్లో సర్ఫేసీ చట్టం కింద చర్యలు తీసుకున్నామని, 5,674 కేసుల్లో ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని చెప్పారు. ఈ క్రమంలోనే మొత్తం రూ.33,801 కోట్ల రికవరీ జరిగిందన్న మంత్రి.. పీఎంఎల్‌ఏ కింద రూ.15,186.64 కోట్లు వచ్చాయని, వీటిలో రూ.15,183.77 కోట్లు ప్రభుత్వ బ్యాంకులకు ఇచ్చామని వివరించారు. అలాగే గత రెండు ఆర్థిక సంవత్సరాల నుంచి ఎన్‌పీఏ ఖాతాలు తగ్గుతున్నాయని, 2.19 కోట్ల నుంచి 2.06 కోట్లకు వచ్చాయని చెప్పారు. ఈ ఖాతాల మొత్తం విలువ చూసినా రూ.7.41 లక్షల కోట్ల నుంచి రూ.5.72 లక్షల కోట్లకు తగ్గాయని వివరించారు.

వడ్డీరేట్లు యథాతథం?

నేటి నుంచి ఆర్బీఐ ద్రవ్యసమీక్ష • 8న నిర్ణయాలను ప్రకటించనున్న గవర్నర్ దాస్

ముంబై, డిసెంబర్ 5: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్ష బుధవారం మొదలవుతున్నది. మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) మూడు రోజులు సమావేశం కానుండగా, శుక్రవారం కమిటీ నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించనున్నారు. అయితే ఈసారి కూడా కీలక వడ్డీరేట్లు ఎక్కడివక్కడే ఉంటాయన్న అంచనాలు గట్టిగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం రెపో రేటు 6.5 శాతం వద్ద ఉన్నది. కరోనా సమయంలో దిగాలుపడిన వృద్ధిరేటును ఉత్సాహపర్చేందుకు రెపోను ఆర్బీఐ బాగా తగ్గించిన విషయం తెలిసిందే. అయితే కరోనా ప్రభావం తగ్గుముఖం పట్టడం, ద్రవ్యోల్బణం ఎగిసి పడుతుండటంతో వరుసగా రెపోను పెంచుతూపోయిన సంగతీ విదితమే. ఈ క్రమంలోనే 250 బేసిస్ పాయింట్లు (2.5 శాతం) రెపో రేటు పెరిగింది. అయితే గతకొన్ని సమీక్షల నుంచి వడ్డీరేట్ల జోలికి వెళ్లకుండానే ఆర్బీఐ ద్రవ్యసమీక్షలు ముగుస్తున్నాయి. ఈసారీ అదేబాటలో ఆర్బీఐ ఎంపీసీ సభ్యులు వెళ్తారన్న ఊహాగానాలైతే బలంగానే వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే వరుసగా ఐదోసారి వడ్డీరేట్లు యథాతథంగానే ఉండనున్నాయి.

రుణగ్రహీతలపై భారం

కరోనా టైంలో వడ్డీరేట్లను ఆర్బీఐ భారీగా తగ్గించడాన్ని చూసినవారిలో చాలామంది గృహ, వాహన ఇతరత్రా రుణాలను తీసుకున్నారు. అయితే ఇప్పుడా రుణాలపై వడ్డీరేట్లు కరోనాకు ముందున్న స్థాయికి చేరుకున్నాయి. దీంతో రుణగ్రహీతలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఆర్బీఐ రెపో రేటు ఆధారంగా వడ్డీరేట్లను సవరించే విధానమున్న లోన్లు కావడంతో రెపో పెరిగినప్పుడల్లా బ్యాంకులు తమ రుణాలపై వడ్డీరేట్లనూ పెంచుతూపోతున్నాయి. ఫలితంగా అప్పులు తీసుకున్నవారిపై మోయలేనంత భారం పడుతున్నది. ఈ నేపథ్యంలోనే ఈసారైనా వడ్డీరేట్లు తగ్గుతాయా? అన్న ఆశతో అంతా ఎదురుచూస్తున్నారు. అయితే ద్రవ్యోల్బణం ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటున్న ఆర్బీఐ ఏం చేస్తుందో చూడాలి.

టాటా సరికొత్త పికప్ వాహనం

ముంబై, డిసెంబర్ 5: దేశీయ మార్కెట్లోకి టాటా మోటర్స్ సరికొత్త పికప్ వాహనాలను విడుదల చేసింది. న్యూ ఇంట్రా వీ70, ఇంట్రా వీ20 గోల్డ్, ఏస్ హెచ్‌టీ ప్లస్ మాడళ్లను ఒకేసారి అందుబాటులోకి తీసుకొచ్చింది. దేశీయంగా చిన్న స్థాయి కమర్షియల్, పికప్ వాహనాలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ మాడళ్లను విడుదల చేసినట్టు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. వీటితోపాటు గతంలో విడుదల చేసిన ఇంట్రా వీ50, ఏస్ డీజిల్ వాహనాల పనితీరును కూడా మెరుగుపరిచింది. ఈ నూతన వాహనాల కోసం దేశవ్యాప్తంగా కంపెనీకి ఉన్న డీలర్ల వద్ద ముందస్తు బుకింగ్ చేసుకోవచ్చునని కంపెనీ వర్గాలు సూచించాయి. 1700 కిలోల బరువును తీసుకెళ్లే ఈ వాహనం 1.5 లీటర్ల డీజిల్ ఇంజిన్‌తో రూపొందించింది.

మైక్రోసాఫ్ట్ ఐడీసీ @ 25

హైదరాబాద్ సెంటర్‌లో సిల్వర్‌జూబ్లీ వేడుకలు

హైదరాబాద్, డిసెంబర్ 5: మైక్రోసాఫ్ట్ ఇండియా డెవలప్‌మెంట్ సెంటర్ (ఐడీసీ).. సిల్వర్‌జూబ్లీ వేడుకలకు వేదికైంది. ఇది మొదలై 25 ఏండ్లవుతున్న సందర్భంగా హైదరాబాద్‌తోపాటు బెంగళూరు, నోయిడాల్లోని క్యాంపస్‌లలో పెద్ద ఎత్తున సంబురాలు జరిగాయి. లెజండరీ క్రికెటర్ కపిల్ దేవ్ పాల్గొనగా.. ఉద్యోగులు ఆనందంలో మునిగిపోయారు. కాగా, కోపైలట్స్‌సహా ఇతర కృత్రిమ మేధస్సు (ఏఐ) అప్లికేషన్స్ (యాప్‌లు) వంటి ప్రపంచ శ్రేణి ఉత్పత్తులను రూపొందించడంలో రిసెర్చ్, ఇంజినీరింగ్, డెవలప్‌మెంట్లదే కీలకపాత్ర. వీటి ఆధారంగా నడిచేదే ఐడీసీ. ఐడీసీ వేదికగా గడిచిన 25 ఏండ్లలో మైక్రోసాఫ్ట్ 365 (ఆఫీస్) మొబైల్, స్పెషలైజ్డ్ ఏఐ కంప్యూటర్ అజుర్, విండోస్ ఆధునికీకరణ తదితర ప్రజాదరణ పొందిన సేవల్ని సృష్టించి, మెరుగుపర్చారు. 'గత 25 ఏండ్లలో ఇండియా డెవలప్‌మెంట్ సెంటర్ ఎన్నో ఘనతల్ని సాధించింది. మైక్రోసాఫ్ట్ ఉత్పత్తులు, సేవలకు దన్నుగా నిలిచింది' అని మైక్రోసాఫ్ట్ ఐడీసీ ఎండీ రాజీవ్ కుమార్ అన్నారు. మైక్రోసాఫ్ట్ ట్రాన్స్‌లేటర్‌పై 20 భారతీయ భాషల్లో సేవల్ని అందుబాటులోకి తెచ్చామని, దీంతో కష్టమర్లందరికీ చేరువయ్యామని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ సేవల సమాచారం కోట్లాది మంది భారతీయులకు వారివారి మాతృ భాష, ప్రాంతీయ భాషల్లో లభ్యమైందని గుర్తుచేశారు.

పసిడి పరుగుకు బ్రేక్

వెయ్యి రూపాయలు తగ్గిన ధర

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: బంగారం ధరల పెరుగుదలకు బ్రేక్‌పడింది. గత కొన్ని రోజులుగా రికార్డు స్థాయిలో దూసుకుపోయిన పసిడికి అంతర్జాతీయ మార్కెట్లు బ్రేక్‌వేశాయి. గ్లోబల్ మార్కెట్లో డిమాండ్ పడిపోవడం, ఈక్విటీ మార్కెట్లు భారీగా పుంజుకుంటుండటంతో పెట్టుబడిదారులు తమ ఇన్వెస్ట్‌మెంట్లను పసిడి నుంచి ఇతర వాటికి మళ్లించడంతో దేశీయంగా బంగారం ధర వెయ్యి రూపాయల వరకు దిగొచ్చింది. ఢిల్లీలో అయితే తులం బంగారం ధర రూ.1,050 తగ్గి రూ.63,250కి దిగొచ్చింది. అంతకు ముందు రోజు ధర రూ.64,300గా ఉన్నది. పసిడితోపాటు వెండి భారీగా తగ్గింది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు నిలిచిపోవడంతో కిలో వెండి ధర ఏకంగా రూ.1,700 తగ్గి రూ.78,500కి జారుకున్నది. మరోవైపు, హైదరాబాద్‌లో 24 క్యారెట్ల తులం బంగారం ధర రూ.1,090 దిగి రూ.63,110కి చేరుకున్నది. అలాగే 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,000 తగ్గి రూ.57,850 దిగొచ్చింది. రూ.2,100 తగ్గిన కిలో వెండి రూ.81,400 వద్ద నిలిచింది. అంతర్జాతీయ మార్కెట్లో బేరిష్ ట్రెండ్ కొనసాగడం వల్లనే దేశీయంగా ధరలు దిగొచ్చాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ సీనియర్ ఉన్నతాధికారి సామ్యూల్ గాంధీ తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 2,037 డాలర్లకు, వెండి 24.50 డాలర్ల వద్ద ఉన్నది.

మహిళలకు తక్కువ వడ్డీకే రుణాలు

ఐఐఎఫ్ఎల్ ట్రెజరీ హెడ్ మోహన్ కుమార్



హైదరాబాద్, డిసెంబర్ 5: తక్కువ వడ్డీకే మహిళలకు రుణాలు అందించాలనే ఉద్దేశంతో ప్రత్యేక ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది దేశంలో అతిపెద్ద నాన్-బ్యాంకింగ్ మైక్రోఫైనాన్స్ కంపెనీల్లో ఒకటైన ఐఐఎఫ్ఎల్. ఈ ఆఫర్ కింద వ్యవసాయ కార్మికులు, కూరగాయలు, పూలు అమ్మేవారు, బట్టలు అమ్మేవారు, టైలర్లతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉండే కార్మికుల కోసం తక్కువ వడ్డీకే రుణాలు ఇవ్వనున్నట్టు కంపెనీ ట్రెజరీ హెడ్ మోహన్ కుమార్ చెప్పారు. కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో సంస్థ రూ.233 కోట్ల లాభాన్ని గడించింది.

వెయ్యి కోట్ల నిధుల సేకరణలో..

రూ.1,000 కోట్ల నిధుల సేకరణ కోసం సెక్యూర్డ్ బాండ్లను జారీ చేయనున్నట్టు ఐఐఎఫ్ఎల్ ప్రకటించింది. వ్యాపార విస్తరణ కోసం అవసర మయ్యే నిధులను సేకరించడానికి బాండ్లను జారీ చేస్తున్నది. ఈ బాండ్లపై 10.50 శాతం వరకు వడ్డీని ఆఫర్ చేస్తున్నది సంస్థ. బాండ్ల జారీతో రూ.200 కోట్లు, గ్రీన్-షో ఆప్షన్ కింద మరో రూ.800 కోట్లు సేకరించాలను కుంటున్నట్టు మోహన్ కుమార్ తెలిపారు. 24, 36, 60 నెలల కాలపరిమితితో లభించనున్న ఈ బాండ్లను కొనుగోలు చేసిన వారికి వడ్డీని నెలవారీ, వార్షికంగా చెల్లింపులు జరపనున్నట్టు తెలిపారు. ఈ బాండ్లు దేశవ్యాప్తంగా ఉన్న 1,500 శాఖల్లో కూడా లభించనున్నాయి.

SHILPARAMAM ARTS, CRAFTS & CULTURAL SOCIETY
Madhapur, Hyderabad
SHORT TENDER NOTICE
Shilparamam invites Short Tenders for the following items of works: 1) Setting up of Food Courts for Craft Melas during the period from 12-12-2023 to 31-01-2024. 2) Operation & Management of Parking facility in the Night Bazar from 12-12-2023 to 30-11-2024. The interested parties may visit the Website **www.shilparamam.in** and apply on or before 02:00 PM on 11th December, 2023.
Sd/- Special Officer, Shilparamam

తెలంగాణ ఇండస్ట్రియల్ హెల్త్ క్లినిక్ లిమిటెడ్, హైదరాబాద్
టెండరు ప్రకటన
డెస్క్‌టాప్ కంప్యూటర్ మరియు ల్యాప్‌టాప్స్ కొనుగోలు కొరకు TIHCL టెండర్లు కోరుతోంది. టెండర్ల స్వీకరణ కొరకు చివరి తేది: 13-12-2023. తదుపరి వివరాల కొరకు మా వెబ్‌సైట్ **www.tihcl.telangana.gov.in** దర్శించండి.
మేనేజింగ్ డైరెక్టర్ & CEO
TIHCL, హైదరాబాద్.సంప్రదించండి: **040-23236399**
DIPR R.O. No.8416-PP/CL/Advt/1/2023-24, Dt:05-12-2023

తెలంగాణ ప్రభుత్వం రహదారులు & భవనాల శాఖ
టెండరు ప్రకటన
NIT No. EE/R&B/GAJWEL/SDPT DIST/04/2023-24, తేదీ: 05-12-2023
4 (నాలుగు) పనుల కొరకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. టెండరుదారులు టెండరు షెడ్యూళ్ళను మరియు తదుపరి వివరాలను 07-12-2023న సా. 4.00గం. నుండి ఇ-మార్కెట్ ప్లేస్ అనగా **tender.telangana.gov.in** నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. చివరి తేది: 11-12-2023న సా. 4.00గం.వరకు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (R&B), డివిజన్: గజ్వేల్, సిద్దిపేట జిల్లా
DIPR RO.No. 2184-DP/CL/ADVT/1/2023-24, Dt: 05-12-2023

డా. MCR హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ
తెలంగాణ ప్రభుత్వం, రోడ్ నం. 25, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033
టెండరు ప్రకటన
No. F1/493/2023 **తేది: -12-2023**
డా.మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ, రోడ్ నం. 25, జూబ్లీహిల్స్, హైదరాబాద్, ఇన్‌స్టిట్యూట్‌లో హాస్ కిపింగ్ సర్వీసుల ఏర్పాటు కొరకు టెండర్లు కోరుతోంది. టెండరు ఫారాల విక్రయ ప్రారంభం: 04 డిసెంబర్, 2023న ఉ. 11.00గం. నుండి. టెండరు ఫారాల విక్రయం ముగింపు తేదీ, సమయం: 20 డిసెంబర్ 2023న మ. 3.00గం. టెండరు ఫారం ధర: అకౌంట్స్ ఆఫీసర్, డా. MCR HRD ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ, హైదరాబాద్ పేరున DD ద్వారా రూ. 5000/-. టెండరు డాక్యుమెంట్‌ను ఇన్‌స్టిట్యూట్ వెబ్‌సైట్ www.mcrhrdi.gov.in నుండి కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చును మరియు టెండరు డాక్యుమెంట్‌తోపాటు రూ. 5000/-లకు DD జతచేయాలి. ఏవైనా విచారణల కొరకు సంప్రదించండి: డైరెక్టర్ (F) (040-23540857, Ext No. 127).
DIPR RO.No.8408-PP/CL/ADVT/1/2023-24, Dt: 05.12.2023 **సం/- అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్**

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ
(తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ)
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన- 18/2023-24
CGM/Op/Rural Zone యొక్క 30/23-24 యొక్క 1వ ఎక్స్‌టెన్షన్, కొత్త స్పెసిఫికేషన్ నంబర్ 33/23-24 (SC కొరకు కేటాయించబడినవి), 34/23-24 (జనరల్ కేటగిరీ (క్రింద) కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన. **వివరాలు: CGM/Op/Rural Zone** యొక్క 30/23-24 యొక్క 1వ ఎక్స్‌టెన్షన్, కొత్త స్పెసిఫికేషన్ నంబర్ 33/23-24 (SC కొరకు కేటాయించబడినవి), 34/23-24 (జనరల్ కేటగిరీ (క్రింద) కొరకు దిగువ విధంగా ఉన్నవి: 1. బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభం: 06.12.2023న 14.00గం. నుండి., 2. బిడ్ డౌన్‌లోడ్ ముగింపు తేది & సమయం ఆన్‌లైన్: 14.12.2023న 14.00గం.వరకు, 3. బిడ్ దాఖలుకు చివరి తేది & సమయం: 14.12.2023న 14.30గం.వరకు. 4. DDలు/BGలతో సహా హార్డ్ కాపీల కొరకు చివరి తేది & సమయం: 15.12.2023న 14.00గం., 5. సాంకేతిక బిడ్ తెరుచు తేది & సమయం: 15.12.2023న 15.00గం., 6. ధర బిడ్ తెరుచు తేది & సమయం: 21.12.2023న 15.00గం. తదుపరి వివరాల కొరకు దర్శించండి: **www.tender.telangana.gov.in** మరియు **www.tssouthernpower.com** మరియు సంప్రదించండి: O/o. CGM/Op/Rural Zone, గగన్‌విహార్, నాంపల్లి, హైదరాబాద్. ఫోన్ నం. 040-29301311.
సం/- చీఫ్ జనరల్ మేనేజర్, ఆపరేషన్, రూరల్ జోన్, TSSPDCL, గగన్‌విహార్, నాంపల్లి, హైదరాబాద్
DIPR RO.No. 8410-PP/CL/ADVT/1/2023-24, Dt: 05.12.2023

శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం, బల్కంపేట, హైదరాబాద్-500038
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్ల వేలం ప్రకటన
దేవాలయములో దిగువ కనబరిచిన లైసెన్స్ మరియు సరఫరా హక్కుల నిమిత్తం ఆసక్తి గల, అనుభవము గల ఫర్మ్‌ల నుండి ఎక్కువ మొత్తంలో కోడ్ చేయు టెండరుదారుల నుండి టెండర్లను కోరడమైనది.
విభాగం-ఎ
టెండర్ నోటీసు నెం. 04/ఎస్.వై.పి.డి./2023 **తేది: 05-12-2023**

| క్ర.సం. | లైసెన్సు మరియు సరఫరాల హక్కుల వివరాలు | ధరావత్తు సొమ్ము రూ. | టెండర్ ప్రారంభ తేది & సమయం | టెండ